అందరినమస్కారాలూ సంతోషంగా అందుకొని నాఉద్యోగం జీతం ప్రశ్నించాడు. చెప్పాను.

అతను వారిస్తున్నా వినకుండా రెండు రూపాయల పదణాలు, అతని బిల్లు నేనే చెల్లించాను.

ఇవతలికి వచ్చాక, మేష్టారూ, మీ అబ్బాయి సరి సింహం ఏంచేస్తున్నాడూ?" అని అడిగాను.

"నాకు పిల్లలు లేరు నాయనా! ఆ భగవంతు డివ్వ లేదు. మరి వస్తాను. అని ముందుకి నడిచాడు.

"ఎవరండీ, అతనూ?" అడిగింది శ్రీమతి.

"వెంకటేశ్వర్లు మాష్టారనుకున్నాను. కాదులా ఉంది. అతను పొడగరి. ఇతను పొట్టి" అన్నాను హోటలు బిల్లు నిష్కారణంగా చెల్లించినందుకు నన్ను నేను తిట్టుకుంటూ.

మా ఆవిడ నవ్వుతూంటే నాకు ఉడుకుమోత్తన మొచ్చింది. కానీ నాకూ నవ్వొచ్చింది. నా నేమ్‌బోర్డు చూసి వుంటాడు దొంగవెధవ! మూర్తి అనేశాడు.

తర్వాత "జానీ, నేను త్త ఫూల్‌ని సుమా! అచ్చం రామ్మూర్తిలా కనిపించాడా దొంగవెధవ. నేను నీ స్నేహి తుణ్ణికాను. అని చెప్పకుండా అతిథి పత్కారా లందుకుని ఇల్లు నలుమూలలా పరికించి కన్నంవేశాడు" అన్నాను.

"మనిషిని పోలిన మనిషి వుండొచ్చు. కాని అదేమి టండీ మీరు! ఏ ఇరవై సంవత్సరాల క్రితమో ఎరిగున్న

వ్యక్తితో పోలికకట్టి ఫలానా ఆయన మీరా! అని పలకరించేస్తే నవ్వరూ!" అంది నవ్వుతూనే.

నాకెలాగన్నా తొందరపాటు జాస్తి. ఓసారి పండక్కి అత్తవారి ఊరు వెళ్ళాము. మా వదినగారు, తోడల్లుడూ కూడా వచ్చారు. కూతుళ్ళిద్దరికీ ఒకేరకం చీరలు కొన్నారు మావగారు. మా ఆవిడ అనుకొని వెనుకపాటుగా నిల్చున్న మా వదినగారి భుజం మీద చెయ్యివేసి మెత్తగా చివాట్లు తిని, క్షమాపణ చెప్పుకున్నాను.

పాపం అమాయకుడు అంటారు మా మామగారు నన్ను.

అలా గతం, వర్తమానం, కలగా పులకంగా, మననం చేసుకుంటూన్న నాకు ఆవ్యాళ అభ్యాగతిని ఎక్కడ చూశానో గుర్తు వచ్చింది చప్పున.

చాలాకాలం క్రితం నాతో బస్‌లో ప్రయాణం చేశాడు. ఇద్దరం కాసేపు మాట్లాడుకున్నాం. అప్పుడు శుభ్రమైన బట్టల్లో వున్నాడు. ఎంతో సంస్కారిలా మాట్లాడాడు.

అతను దిగిన కాసేపటికి పర్సు పోయిందని బస్సులో కలకలం ప్రారంభమయింది. మా అందర్నీ చెక్ చేశారు.

వాడు నన్ను గుర్తుపట్టి గతుక్కుమన్నాడు. కాని నేనే వాణ్ణి మరచి రామ్మూర్తి పోలికలు వాడిలో వెతికి ఫూల్‌ని అయ్యాను.

వాడే పర్సు కొట్టేసి వుంటాడని చాలామంది అనుకు

